క్లుప్తంగా

తొలగించిన ఓట్లపై నివేదికను ఇవ్వండి

పెనగలూరు : ఇటీవల తీసివేసిన ఓటర్ల జాబితాపై కచ్చితమైన సమాచారం ఉండాలని తహసీల్దార్ శ్రీధర్‌రావు అన్నారు. బీఎల్‌ఓలు, వీఆర్‌ఓలు ఎక్కడైనా పొరపాట్లు జరిగి ఉంటే వాటిని మరొక్కసారి క్షుణ్ణంగా పరిశీలించాలని వారు సూచించారు. ఓటరు జాబితా సర్వేలో పొరపాట్లు ఉంటే వాటిని కూడా సరిచేయాలన్నారు. మండలంలో ఎక్కడా తప్పులు దొర్లకుండా చూడాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. అలాగే అసైన్‌మెంట్ కమిటీపై పలు సూచనలు, సలహాలు ఇచ్చారు. రైతుల సమస్యలపై సమావేశంలో చర్చించారు. కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ మురళీకృష్ణ, సీనియర్ అసిస్టెంట్ కుమారస్వామి, ఆర్‌ఐ చంద్రమోహన్ రెడ్డి, వీఆర్‌ఓలు పాల్గొన్నారు.

పవిత్ర స్థలాలలో మట్టిసేకరణ

రైల్వేకోడూరు అర్బన్ : భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో చేపట్టిన నాభూమి.. నాదేశంలో భాగంగా రాష్ట్ర కిసాన్ మోర్చా హార్టికల్చర్ కన్వీనర్ తోట శ్రీనివాసులు ఆధ్వర్యంలో భుజంగేశ్వర ఆలయం, వెంకటరెడ్డిపల్లి వీరబ్రహ్మేంద్ర స్వామి ఆలయం, మైసూరవారిపల్లి ఆంజనేయస్వామి దేవస్థానాలలో పవిత్రమట్టిని శుక్రవారం సేకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పవిత్రమైన మట్టిని జాతీయ బీజేపీ కార్యాలయానికి పంపించనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో వరికూటి మల్లికార్జున, దరిశా వెంకటరెడ్డి, సుహవాసి మల్లికార్జున, చలపతి, సుబ్రమణ్యం, సరస్వతి తదితరులు పాల్గొన్నారు.

పోస్టర్ల విడుదల

రాయచోటి టౌన్ : రక్తదానం చేయడం గొప్ప విషయమైతే ఇప్పటి వరకు 25 వేల మందితో రక్తదానం చేయించడం అభినందనీయమని రాయచోటి డీఎస్పీ మహబూబ్ బాషా అన్నారు. శుక్రవారం డీఎస్పీ తన ఛాంబర్‌లో రాయచోటి హెల్పింగ్ హ్యాండ్స్ సంస్థ వ్యవస్థాపకుడు డాక్టర్ మైనుద్దీన్ చేపట్టిన రక్తదాన కార్యక్రమాలకు సంబంధించిన పోస్టర్లను విడుదల చేశారు.

చిత్రలేఖన పోటీలు

చిన్నమండెం : మండల పరిధిలోని ఆదర్శ పాఠశాలలో వీరగాథ-3 చిత్రలేఖన పోటీలను నిర్వహించినట్లు ప్రిన్సిపల్ రమేష్ తెలిపారు. కేంద్ర ప్రభుత్వ విద్యా మార్గదర్శకాలైన అమర వీరుల సంస్మరణయే నేటి విలువలతో కూడిన విద్యాబోధన అని ప్రిన్సిపల్ తెలిపారు. దేశ నాయకులు, స్వాతంత్ర్య పోరాట ఉద్యమాల త్యాగాల ఫలితమే నేటి భారతావని అన్నారు. అనంతరం చిత్రలేఖన పోటీలను నిర్వహించి 9, 10వ తరగతుల విద్యార్థులకు ఉత్తమ ప్రతిభ చూపిన విద్యార్థులు వీరగాథ-2 మాధ్యమం ద్వారా మండల, జిల్లా, రాష్ట్ర, జాతీయ స్థాయిల వరకు పైకి ఎదిగి తద్వారా తమ నైపుణ్యాలను వృద్ధిపరచుకోవచ్చని ఎస్ఎస్ఎస్ పీఈటీ నవీన్‌కుమార్ తెలిపారు. ఉత్తమ ప్రతిభ కనపరిచిన విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.


నేడు విద్యుత్ అంతరాయం

రాజంపేట రూరల్ : విద్యుత్ సరఫరాలో శనివారం అంతరాయం కలుగుతుందని విద్యుత్‌శాఖ డీఈఈ ఎం.సురేంద్రనాథ్ తెలియజేశారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ రాజంపేటలోని 33 కెవి, 11 కెవి విద్యుత్ లైన్లకు సమీపంలో ఉన్నటువంటి చెట్లు తొలగించే కార్యక్రమం శనివారం చేపట్టామన్నారు. మండలంలోని తాళ్లపాక, ఆకేపాడు, బ్రాహ్మణపల్లి, హెచ్.చెర్లోపల్లి, కట్టకిందపల్లి సబ్ స్టేషన్ల పరిధిలోని గ్రామాలలో ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 1గంట వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయబడుతుందని తెలియజేశారు.

సీసీ రోడ్లు ప్రారంభం

రాయచోటి అర్బన్ : వైఎస్సార్‌సీపీ హయాంలో రాయచోటిలో అభివృద్ధి పరుగులు తీస్తోందని మున్సిపల్ చైర్మన్ చిల్లీస్ ఫయాజ్‌బాషా అన్నారు. పట్టణంలోని 21వ వార్డులో రూ. 10 లక్షలు, 26వ వార్డులో రూ. 15లక్షలతో నూతనంగా నిర్మించిన సీసీ రోడ్లను ఆయన స్టేట్ సివిల్ సప్లయ్స్ డైరెక్టర్ పోలు సుబ్బారెడ్డి, కమిషనర్ గంగాప్రసాద్‌తో కలసి ప్రారంభించి మాట్లాడారు.

శ్రీధర్‌రెడ్డికి ప్రముఖుల నివాళి



శ్రీధర్‌రెడ్డికి నివాళులర్పిస్తున్న జెడ్పీ చైర్మన్

ఒంటిమిట్ట : సిద్దవటం మార్కెట్ యార్డ్ కమిటీ వైస్ చైర్మన్ ముమ్మడి శ్రీధర్ రెడ్డి(41) అనారోగ్యంతో మృతి చెందిన విషయం విదితమే. శుక్రవారం మండల పరిధిలోని సాలాబాద్‌లో గ్రామంలో ఉన్న ముమ్మడి శ్రీధర్‌రెడ్డి మృతదేహానికి జెడ్పీ చైర్మన్ ఆకేపాటి, రాజంపేట ఎమ్మెల్యే మేడా ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి అండగా ఉంటామని ధైర్యం చెప్పారు.

నీటి సదుపాయం

రామాపురం : ఎంతో కాలంగా నీటి సమస్యతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న పాత రామాపురం వాసులకు జెడ్పీటీసీ వెంకటరమణ నీటి సదుపాయం కల్పించారు. గడప గడపకు కార్యక్రమంలో ప్రజలకు నీటి సదుపాయం లేదంటూ ఎమ్మెల్యేకు విన్నవించారు. ఆయన జెడ్పీటీసీకి సమస్య పరిష్కరించాలని సూచించడంతో శుక్రవారం పనులు ప్రారంభమయ్యాయి. దీంతో శ్రీకాంత్‌రెడ్డికి ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు.

మహిళలను మహారాణులు చేయడమే లక్ష్యం

- మహిళల ఆర్థిక పురోగతికి పెద్దపీట
- సిద్దవటం మండలంలో గడప గడపకు మన ప్రభుత్వంలో పాల్గొన్న ఎమ్మెల్యే మేడా



రాజంపేట రూరల్: డ్వాక్రా మహిళలకు సంక్షేమ పథకాలు వివరిస్తున్న ఎమ్మెల్యే మేడా

రాజంపేట రూరల్ : మహిళలను ఆర్థికంగా బలపరిచి వారిని మహారాణులుగా చేయడమే లక్ష్యంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సంక్షేమ పథకాలు ప్రవేశ పెడుతున్నారని ఎమ్మెల్యే మేడా మల్లికార్జునరెడ్డి తెలియజేశారు. స్థానిక ఆర్‌అండ్‌బీ వద్ద మెప్మా ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఆహా క్యాంటీన్‌ను మున్సిపల్ చైర్మన్ పోలా శ్రీనివాసులరెడ్డితో కలిసి శుక్రవారం ఎమ్మెల్యే మేడా ప్రారంభించారు. అనంతరం కాత్యాయని ఎస్‌హెచ్‌జీ సంఘం ప్రతినిధులు చేసిన నాణ్యమైన ఆహార పదార్థాలను వైఎస్సార్‌సీపీ నాయకులకు విక్రయించారు. తదనంతరం ఎమ్మెల్యే మేడా మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మహిళలు ఆర్థికంగా బలపడేందుకు పలు సంక్షేమ పథకాలు ప్రవేశపెడుతున్నారని కొనియాడారు. క్యాంటీన్‌లో ప్రతి రోజు ఇంటి వద్ద చేసిన నాణ్యమైన భోజనంను సరసమైన ధరలకు విక్రయిస్తారన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఎం జనార్ధనరెడ్డి, మెప్మా సిటీ మిషన్ మేనేజర్ బి.రాజేశ్వరి, సీఓలు ఎల్.భాస్కర్, వి.పద్మావతి, కౌన్సిలర్‌లు పసుపులేటి సుధాకర్, సనిశెట్టి నవీన్‌కుమార్, న్యాయమతుల్లా, డొంకా సూరి, వైఎస్సార్‌సీపీ నాయకులు వడ్డే రమణ, ఎస్.జాహిద్‌అలీ, బొల్లినేని రామ్మోహన్‌నాయుడు, పల్లం దొరబాబు, మలిశెట్టి శ్రీనివాసులగౌడ్, డ్వాక్రా సంఘాల లీడర్‌లు, మహిళలు పాల్గొన్నారు.

అర్హులకు సంక్షేమ పథకాలు

సిద్దవటం: అర్హులైన ప్రతి ఒక్కరికీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం సంక్షేమ పథకాలను మంజూరు చేస్తున్నారని రాజంపేట ఎమ్మెల్యే మేడా మల్లికార్జునరెడ్డి తెలిపారు. సిద్దవటం మండలంలోని ఎస్‌కేఆర్ నగర్, పార్వతీపురం గ్రామాల్లో శుక్రవారం ఎమ్మెల్యే గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఇంటింటికి వెళ్లి ప్రభుత్వం మంజూరు చేసిన సంక్షేమ పథకాలు అందుతున్నాయా లేదా అని తెలుసుకున్నారు. పథకాల గురించి వారికి వివరిస్తూ ప్రజలకు ఏమైనా సమస్యలు ఉన్నాయా అంటూ తెలుసుకున్నారు. ఈ మేరకు సమస్యలను పరిష్కరించాలని సంబంధిత శాఖల అధికారులకు ఆయన సూచించారు. అనంతరం ఎస్‌కేఆర్ నగర్‌లోని అంగన్‌వాడీ కేంద్రాన్ని సందర్శించి పిల్లలతో ముచ్చటించారు. అంగన్‌వాడీ కార్యకర్త లక్షుమ్మతో పిల్లలందరినీ తమ సొంత పిల్లలుగా భావించి వారికి మంచి పౌష్టికాహారం ఇవ్వాలని ఆయన సూచించారు.

జగనన్నకు వెన్నుదన్నుగా నిలవాలి

రాజంపేట : అన్ని వర్గాలు మేలుచేసే విధంగా పాలన కొనసాగిస్తున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డికి యువత వెన్నుదన్నుగా నిలవాలని యువతకు రాజంపేట శాసనసభ్యుడు మేడా మల్లికార్జునరెడ్డి పిలుపునిచ్చారు. శుక్రవారం రాత్రి మేడాభవన్‌లో రాజంపేట పట్టణానికి చెందిన యువత ఎమ్మెల్యేతో భేటి అయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలకు ప్రజాదరణ లభిస్తోందన్నారు. సోషల్ మీడియాలో ముఖ్యమంత్రి, వైఎస్సార్‌సీపీ పార్టీపై చేస్తున్న దుష్ప్రచారాలను తిప్పికొట్టే విధంగా తయారుకావాలన్నారు. ఎల్లో మీడియాలో వస్తున్న తప్పుడు కథనాలను ఎప్పటికప్పుడు తమ తమ స్థాయిలో ప్రచారమాధ్యమాల ద్వారా తిప్పికొట్టాలన్నారు. ముఖ్యమంత్రి చేస్తున్న ప్రజాసంక్షేమాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలన్నారు. నగదు దోచుకున్నాడు కాబట్టి చంద్రబాబునాయుడు అరెస్టు చేశారని, చట్టం దృష్టిలో అందరు సమానమేనన్నారు. దానికేదో లేనిపోని రాద్ధాంతం చేస్తున్నారని, తెలుగుదేశం పార్టీ నాయకులన్న, ఎల్లోమీడియా జీర్ణించుకోలేపోతోందని విమర్శించారు. రానున్న ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం రావడానికి కృషి చేస్తామని యువత ఎమ్మెల్యేకు చెప్పారు. కార్యక్రమంలో బీసీ విభాగం రాజంపేట పార్లమెంటరీ జిల్లా అధ్యక్షుడు పసుపులేటి సుధాకర్, బీసీ నాయకుడు మురళీచారితో రాజంపేట పట్టణంలోని పలు ప్రాంతాలకు చెందిన యువకులు పాల్గొన్నారు.

ప్రకృతి వ్యవసాయ విధానాలను అవలంబించండి

సిద్దవటం : ప్రతి రైతు ప్రకృతి వ్యవసాయ విధానాలను అవలంబిస్తే పెట్టుబడి వ్యయం తగ్గించడంతో పాటు నాణ్యమైన ఉత్పత్తులను పొందవచ్చునని బద్వేల్ సహాయ వ్యవసాయ సంచాలకులు ఎం.నాగరాజు తెలిపారు. సిద్దవటం మండలంలోని పెద్దపల్లి, మాచుపల్లె గ్రామాల్లోని రైతు భరోసా కేంద్రాలను శుక్రవారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఏడీఏ మాట్లాడుతూ పెద్దపల్లి పరిధిలోని మందపల్లి రెవెన్యూ గ్రామంలో ఈ- పంట నమోదు కార్యక్రమాన్ని పరిశీలించినట్లు పేర్కొన్నారు. రైతు భరోసా సహాయకులు ప్రేమ్ సందీప్, సందీప్ సింహయాదవ్, శిరీష, సిబ్బంది పాల్గొన్నారు.

అర్హులకు పథకాలు అందించండి

రాజంపేట రూరల్ : ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులకు అందేలా కృషి చేయాలని జిల్లా విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యుడు సత్యాల రామకృష్ణ సచివాలయ సిబ్బందికి సూచించారు. స్థానిక 7వ సచివాలయంలో శుక్రవారం సిబ్బందితో జేసీఎస్ కన్వీనర్ వడ్డే రమణ, 10వ వార్డు కౌన్సిలర్ సత్యాల మానికతో కలిసి సత్యాల రామకృష్ణ సమీక్షా సమావేశం నిర్వహించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రవేశ పెడుతున్న సంక్షేమ పథకాలు ప్రజలకు ఏ విధంగా ప్రజలకు చేరవేస్తున్నారో ఆరా తీశారు. కార్యక్రమంలో సచివాలయ అడ్మిన్ అంజీ, సిబ్బంది, వలంటీర్‌లు పాల్గొన్నారు.

ప్రతి ఇంటికి ప్రభుత్వ వైద్య సేవలందాలి



ఓబులవారిపల్లె: సర్వే నిర్వహిస్తున్న ఎంపీపీ



సిద్దవటం: సేవలను వివరిస్తున్న ఎమ్మెల్యే మేడా

సిద్దవటం : ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి వైద్య రంగానికి అధిక ప్రాధాన్యతను ఇచ్చారని, జగనన్న ఆరోగ్య సురక్ష బృహత్తర కార్యక్రమం ద్వారా ప్రజలందరికి వైద్య సేవలు అందించడమే లక్ష్యమని రాజంపేట ఎమ్మెల్యే మేడా మల్లికార్జునరెడ్డి అన్నారు. సిద్దవటం మండలంలోని మాధవరం-2 గ్రామ సచివాలయం వద్ద శుక్రవారం ఎమ్మెల్యే జగనన్న ఆరోగ్య సురక్షా కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన ఇంటింటికీ తిరిగి జగనన్న ఆరోగ్య సురక్ష ద్వారా ప్రజలకు అందించే సేవలను వివరించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ అనారోగ్య బాధితులను చేయి పట్టుకుని నడిపించే వ్యవస్థకు నాంది ఈ జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమమన్నారు. మొదట వలంటీర్లు ఇంటింటిని సందర్శించి వ్యాధిగ్రస్తులను గుర్తిస్తారన్నారు. అనంతరం ఏఎన్ఎంలు, సీహెచ్‌ఓలు సందర్శిస్తారన్నారు. ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని ఆయన అన్నారు.

పాటూరులో జగనన్న ఆరోగ్యసురక్ష ప్రారంభం

నందలూరు(రాజంపేట) : పాటూరులో శుక్రవారం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ఎంపీడీఓ సౌభాగ్య, మండల వైద్యాధికారిణి సృజన ప్రారంభించారు. ఈ సందర్భంగా జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమ ఉద్దేశాలను ప్రజలకు వివరించారు. కరపత్రాలను పంపిణీతో పాటు జబ్బులబారీన పడిన వారిని సర్వే ద్వారా గుర్తించడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో వైద్యుడు చంద్రశేఖర్‌రెడ్డి, వైద్యసిబ్బంది పాల్గొన్నారు.

గాలివీడు : మండలంలోని పూలకుంట, గ్రామంలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం శుక్రవారం ప్రారంభమైందని ఎంపీడీఓ శేఖర్ నాయక్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలో ఆయన మాట్లాడుతూ ప్రజలు సురక్ష పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

ఓబులవారిపల్లె : జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు మెరుగైన వైద్యం అందించడమే లక్ష్యమని ఎంపీపీ చీర్ల నాగమ్మ పేర్కొన్నారు. శుక్రవారం చిన్నఓరంపాడు పంచాయతీ దిగువపల్లి గ్రామంలో జగనన్న ఆరోగ్య సురక్ష సర్వే కార్యక్రమాన్ని ఎంపీపీ ప్రారంభించారు. ఇంటింటికి వెళ్లి ఆరోగ్య సమస్యలపై సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకొచ్చిందన్నారు. ఇలాంటి కార్యక్రమం దేశంలోనే మొదటిసారి ప్రవేశపెట్టారన్నారు. సర్వే అనంతరం గ్రామాల్లో క్యాంపు నిర్వహించి మందులను పంపిణీ చేస్తామన్నారు.

చిరస్మరణీయుడు మోక్షగుండం విశ్వేశ్వరయ్య



రాజంపేట: అధ్యాపకులను సత్కరించిన దృశ్యం



రాయచోటి అర్బన్: నివాళి అర్పిస్తున్న దృశ్యం

రాయచోటి అర్బన్ : దేశం గర్వించదగ్గ గొప్ప ఇంజనీర్, చిరస్మరణీయుడు మోక్షగుండం విశ్వేశ్వరయ్య అని మున్సిపల్, ఆర్‌డబ్ల్యూఎస్ అసిస్టెంట్ ఇంజనీర్లు వెంకట క్రిష్ణారెడ్డి, హరినాథలు అన్నారు. భారతరత్న మోక్షగుండం విశ్వేశ్వరయ్య 162వ జయంతి సందర్భంగా ఎస్ఎస్ఎస్ ఆధ్వర్యంలో ఇంజనీర్స్ డే వేడుకలను ఘనంగా నిర్వహించారు. ముఖ్యఅతిథులుగా హాజరైన వారు మాట్లాడుతూ విద్యార్థులు పునరుత్పాదక వనరులపై పరిశోధనలు జరిపి భవిష్యత్ తరాలకు ఎదురయ్యే ఇంధన సమస్యల పరిష్కార దిశగా అడుగుల వేయాలంటూ పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సాయి కళాశాల ఏడీ సుధాకర రెడ్డి, ప్రిన్సిపల్ డాక్టర్ బాలాజీతోపాటు వివిధ విభాగాల అధిపతులు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఏఐటీఎస్‌లో..

రాజంపేట : బోయనపల్లిలోని అన్నమాచార్య ఇంజనీరింగ్ కళాశాలలో శుక్రవారం ఇంజనీర్స్ డే వేడుకలు ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్ఎంవీ ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో ప్రముఖ ఇంజనీర్ భారతరత్న సర్ మోక్షగుండం విశ్వేశ్వరయ్య చిత్రపటానికి నివాళులర్పించారు. అనంతరం ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్ఎంవీ నారాయణ మోక్షగుండం దేశానికి చేసిన సేవలు గురించి కొనియాడారు. అనంతరం డాక్టర్ ఎల్.హరికృష్ణను, డాక్టర్ ఎ.హేమంతకుమార్, కె.శ్రీనివాసులను, అలాగే స్టేట్ బెస్ట్ టీచర్ అవార్డు అందుకున్న ఈఈఈ విభాగాధిపతి డాక్టర్ ఎం.పద్మలలితలను ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో ప్రొఫెషనల్ బాడీస్ డీన్ డాక్టర్ ఎం సుబ్బారావు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఆయుష్మాన్ భారత్‌తో నూతన అధ్యాయానికి శ్రీకారం

లక్కిరెడ్డిపల్లి : వైద్య రంగంలో ఆయుష్మాన్ భారత్ నూతన అధ్యాయానికి శ్రీకారం చుట్టనుందని లక్కిరెడ్డిపల్లి ఆసుపత్రి ఇన్‌చార్జ్ సూపరింటెండెంట్ ధరణి కుమార్ పేర్కొన్నారు. సెప్టెంబర్ 15 నుంచి అక్టోబర్ 2వ తేదీ వరకు ప్రతి శుక్రవారం 5 మంది స్పెషలిస్టు డాక్టర్లచే వైద్య సేవలు అందించబడతాయని తెలిపారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగపరుచుకోవాలన్నారు. కార్యక్రమంలో కీర్తిరెడ్డి, సజ్జత్ నవాజ్, జీవన్, భరత్ కుమార్, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

ఆయుష్మాన్ భవ వినియోగించుకోండి

రైల్వేకోడూరు అర్బన్ : ఆయుష్మాన్ భవ కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలని ప్రభుత్వ వైద్యాధికారి దయాకర్ శుక్రవారం తెలిపారు. నేడు 16వ తేదీ స్థానిక ప్రభుత్వ సామాజిక కేంద్రంలో అన్ని జబ్బులకు సంబంధించి ప్రత్యేక వైద్యులతో చికిత్స చేయనున్నట్లు ఆయన తెలిపారు. అలాగే 20వ తేదీ రాజంపేటలో జరిగే సదరన్ క్యాంపులో దివ్యాంగులు సర్టిఫికెట్లు తీసుకోవచ్చని ఆయన పేర్కొన్నారు.

ఉత్సవ నిర్వాహకులు అనుమతులు తీసుకోవాలి

రామాపురం : మండలంలోని 13 గ్రామ పంచాయతీలలో వినాయకచవితి సందర్భంగా గ్రామాల్లో విగ్రహాలు పెట్టే కమిటీలు పోలీసుల అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలని రామాపురం మండల ఎస్ఐ కొండారెడ్డి తెలిపారు. స్థానిక పోలీస్‌స్టేషన్‌లో శుక్రవారం గ్రామ నాయకులకు ఉత్సవ కమిటీ సభ్యులకు సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ వినాయకచవితి సంబరాలు ప్రశాంత వాతావరణంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూసుకోవాలన్నారు. విగ్రహాన్ని ప్రతిష్టించేవారు తప్పనిసరిగా అనుమతి తీసుకోవాలన్నారు. నిమజ్జన ఊరేగింపులో ఎలాంటి అశ్లీల నృత్యాలు, డీజేలు నిర్వహించరాదన్నారు.చిన్నపిల్లలను దూరంగా ఉంచాలని తెలియజేశారు. కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, మండల నాయకులు, కమిటీల సభ్యులు పాల్గొన్నారు.

ఓజోన్ పరిరక్షణ అందరి బాధ్యత

నందలూరు(రాజంపేట) : ఓజోన్ పరిరక్షణ అందరి బాధ్యత అని ఏపీ స్టేట్ కౌన్సిల్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ (ఆప్‌కాస్ట్) జిల్లా కో-ఆర్డినేటర్ రవిశంకర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం ప్రపంచ ఓజోన్ పరిరక్షణ దినోత్సవాన్ని పురస్కరించుకొని నాగిరెడ్డిపల్లె జెడ్పీ హైస్కూల్‌లో హెచ్‌ఎం లలితకుమారి అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత అన్నారు. ఓజోన్ పొర దెబ్బతింటే మానవ సమాజం మనుగడ ప్రశ్నార్థకరంగా మారుతుందన్నారు.

మండల స్థాయి కబడ్డీ పోటీలు ప్రారంభం

రైల్వేకోడూరు : మండలంలోని కె.బుడుగుంటపల్లె పంచాయతీలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో శుక్రవారం ఎస్‌జీఎఫ్ నియోజకవర్గస్థాయి కోఆర్డినేటర్ డేవిడ్ ఆధ్వర్యంలో మండలస్థాయి కబడ్డీ పోటీలు ప్రారంభమయ్యాయి. ఈ పోటీలను స్థానిక సర్పంచ్ దార్ల చంద్రశేఖర్ ప్రారంభించారు. ఎంఈఓ రామయ్య మాట్లాడుతూ అండర్ 17 బాలుర విభాగంలో హెచ్‌ఎంఎం హైస్కూల్, అండర్ 17 బాలికల విభాగంలో ప్రభుత్వ ఉన్నత పాఠశాల, అండర్ 14 బాలుర విభాగంలో హెచ్‌ఎంఎం హైస్కూల్, లాగే అండర్ 14 బాలికల భాగంలో ప్రభుత్వ ఉన్నత పాఠశాల గెలుపొందినట్లు తెలిపారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ఉమాశంకర్, ఉపాధ్యాయులు రక్కాసి చెంగల్‌రెడ్డి, శివశంకర్‌రాజు, శ్రీనివాసమూర్తి పాల్గొన్నారు.

ఆరోగ్యంపై అప్రమత్తత అవసరం



పరిసరాలను పరిశీలిస్తున్న అధికారి

సంబేపల్లె : సీజనల్ వ్యాధుల నేపథ్యంలో ఆరోగ్యంపై అందరూ అప్రమత్తంగా ఉండాలని జిల్లా మలేరియా అధికారి బి.వేణుగోపాల్ పేర్కొన్నారు. శుక్రవారం నారాయణరెడ్డిపల్లె పంచాయతీ జగనన్న కాలనీలో మలేరియా సబ్ యూనిట్ అధికారి వై.ప్రసాద్ యాదవ్, జయరామయ్యతో కలిసి జగనన్న కాలనీని పరిశీలించారు. ఈ సందర్భంగా కాలనీలో ఫీవర్స్ సర్వే, లార్వా సర్వే, ఫ్రైడే డ్రైడే కార్యక్రమంపై ఆరా తీశారు. జిల్లా మలేరియా అధికారి మాట్లాడుతూ వైద్య సిబ్బంది సీజనల్ వ్యాధులపట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు.

లంపీ స్కిన్ వ్యాధికి టీకాలే సరైన వైద్యం

నందలూరు(రాజంపేట) : పశువులలో వచ్చే లంపీ స్కిన్ వ్యాధికి టీకాలే సరైన వైద్యమని రాజంపేట పశుసంవర్ధకశాఖ ఉప సంచాలకులు డా.కె.ప్రతాప్ అన్నారు. శుక్రవారం నందలూరు గ్రామ పంచాయతీ పరిధిలోని ఈదరపల్లెలో పశువైద్యాధికారిణి డా.ప్రణీత ఆధ్వర్యంలో రైతులకు పశువిజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పశువుల వ్యాధులపై రైతులకు అవగాహన కలిగి ఉండాలన్నారు. ఫలితంగా వ్యాధులు రాకుండా ముందస్తు చర్యలు తీసుకోగలరన్నారు. మెళకవులు, పాటించాలన్నారు. వ్యాధులు రాకుండా ఏయో సమయాల్లో ఏయే టీకాలు వేయించుకోవాలో క్షుణ్ణంగా వివరించారు. రైతులకు పశువులకు సంక్రమించే వ్యాధుల నివారణకు అవసరమైన మందులను అందజేశారు.

అవ్వాతాతల ఆనందమే జగనన్న ప్రభుత్వ లక్ష్యం

- నూతన పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి



రాయచోటి అర్బన్: మోకాళ్లపై కూర్చుని వృద్ధుడికి పింఛన్ పత్రాలను అందజేస్తున్న ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి

రామాపురం : అవ్వాతాతల ఆనందమే జగన్ ప్రభుత్వ లక్ష్యమని వైఎస్ఆర్‌సీపీ అధ్యక్షుడు, రాయచోటి ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్‌రెడ్డి అన్నారు. శుక్రవారం రామాపురం మండల కేంద్రంలో జరిగిన నూతన పింఛన్ల పంపిణీలో శ్రీకాంత్ రెడ్డి పాల్గొన్నారు. మాజీ ఎంపీపీ గడికోట జనార్దన్‌రెడ్డి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ మలిసందెలో ఆసరా కోసం ఎదురుచూసే అవ్వాతాతలకు సీఎం జగన్ అండగా నిలుస్తున్నారన్నారు. వారికిచ్చే వృద్ధాప్య పింఛన్ల మొత్తాన్ని ఇచ్చిన మాట ప్రకారం పెంచుతూ ఇళ్ల వద్దే పింఛన్లు అందజేస్తున్నారన్నారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పేదల పక్షమని అన్నారు. ఏ ఒక్క పింఛన్‌ను తొలగించకుండా కొత్త పింఛన్‌ను మంజూరు చేశామన్నారు. చంద్రబాబు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ఒకరు చనిపోతే కానీ మరొకరికి పింఛన్ ఇచ్చేవారు కాదన్నారు. రామాపురంలో 321 పెన్షన్లు మంజూరయ్యాయన్నారు.

స్కిల్ డెవలప్‌మెంట్ ఫైలులో 13 చోట్ల చంద్రబాబు సంతకాలు

తండ్రి వైఎస్ఆర్ అధికారంలో ఉన్నప్పుడు వైఎస్ జగన్ ఏ రోజూ ఏ ప్రభుత్వ కార్యాలయానికి వెళ్లలేదని ఏ తప్పు చేయలేదని, కాంగ్రెస్ పార్టీ నుంచి బయటకు వచ్చాడన్న నెపంతో అక్రమ కేసులు బనాయించి 16 నెలలు జైల్లో పెట్టినా, పచ్చమీడియా తప్పుడు రాతలు రాసినా జగన్ భయపడక ఒంటరిగా పోరాటం చేశారన్నారు. చంద్రబాబు చేసిన తప్పు స్పష్టంగా కనపడుతోందని రూ.370 కోట్ల యువత అభివృద్ధి కోసం వెచ్చించాల్సిన నిధులను స్వాహా చేశారని, స్కిల్ డెవలప్‌మెంట్‌కు సంబంధించిన ఫైలుపై 13 చోట్ల చంద్రబాబు సంతకాలు ఉన్నాయన్నారు. అనంతరం మార్కెట్ కమిటీ చైర్మన్ విశ్వనాథరెడ్డి, మాజీ ఎంపీపీ జనార్దన్‌రెడ్డి, జెడ్పీటీసీ వెంకటరమణ, సర్పంచ్ వెంకటరెడ్డి, సూరం వెంకటసుబ్బారెడ్డిలు ప్రసంగించారు. కార్యక్రమంలో అధికారులు, ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

మాటతప్పని నేతగా సీఎం జగన్ చరిత్రలో నిలుస్తారు

రాయచోటి అర్బన్ : మాటతప్పని నేతగా సీఎం జగన్ చరిత్రలో నిలుస్తారని ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్‌రెడ్డి అన్నారు. శుక్రవారం సాయంత్రం స్థానిక మున్సిపల్ కార్యాలయం ఆవరణలో పండుగ వాతావరణంలో జరిగిన నూతన పెన్షన్‌ల పంపిణీలో ఆయన మున్సిపల్ చైర్మన్ ఫయాజ్‌బాషాతో కలసి పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ పేదల జీవితాల్లో ఆనందం, సంతోషం చూడాలన్నదే ప్రభుత్వ లక్ష్యమన్నారు. గడప గడపకు మన ప్రభుత్వంలో వృద్ధులతో మమేకమైనప్పుడు వారు చెబుతున్న మాటలు హృదయాన్ని హత్తుకుంటున్నాయన్నారు. దివ్యాంగులకు అన్ని విధాలా అండగా ఉండేందుకు కృషి చేస్తున్నామన్నారు. సీఎస్ఆర్ ఫండ్స్‌తో వారికి వీల్‌ఛైర్‌లు, బ్యాటరీ సైకిల్స్ తదితర ఉపకరణాలను అందిస్తామన్నారు. అనంతరం మున్సిపల్ ఛైర్మన్ ఫయాజ్‌బాషా, వండాడి వెంకటేశ్వర్లు, కౌన్సిలర్ సుగవాసి ఈశ్వర్ ప్రసాద్, ఆసిఫ్ అలీఖాన్, వైఎస్ఆర్‌సీపీ నేతలు సుగవాసి శ్యామ్, జానం రవీంద్ర, పల్లా రమేష్, రియాజ్, ఆనందరెడ్డి, ఇంతియాజ్ అహమ్మద్ తదితరులు మాట్లాడారు. కార్యక్రమంలో పార్టీ నేతలు, అధికారులు పాల్గొన్నారు.

ఇళ్ల నిర్మాణంలో వేగం పెంచాలి

రాయచోటి టౌన్ : రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పక్కా గృహాల నిర్మాణాలలో వేగం పెంచాలని రాయచోటి ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి ఆదేశించారు. శుక్రవారం ఆయన తన కార్యాలయంలో రాయచోటి నియోజకవర్గ వ్యాప్తంగా జరుగుతున్న వైఎస్సార్ జగనన్న కాలనీలు, ఇతర హౌసింగ్ కాలనీల నిర్మాణాలపై మండలాలవారీగా సమీక్షించారు. ముఖ్యమంత్రి అర్హత కలిగిన ప్రతి ఒక్కరికీ పక్కా గృహాలను నిర్మించే కార్యక్రమాన్ని పటిష్టంగా అమలు చేస్తున్నారని చెప్పారు. కార్యక్రమంలో హౌసింగ్ పీడీ శివయ్య, తదితర నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

పేదలకు వరం సీఎం సహాయనిధి

రాయచోటి : పేదలకు సీఎం సహాయనిధి వరంలా ఉపయోగపడుతుందని ఎమ్మెల్యే జి.శ్రీకాంత్‌రెడ్డి అన్నారు. ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా మంజూరైన చెక్కులను లబ్ధిదారులకు మునిసిపల్ చైర్మన్ ఫయాజ్‌బాషా, కౌన్సిలర్లతో కలిసి శ్రీకాంత్‌రెడ్డి అందజేశారు. రాయచోటి పట్టణంలోని నాయబ్‌సాబ్‌వీధికి చెందిన సయ్యద్‌కు రూ. లక్ష, బండ్లపెంటకు చెందిన పఠాన్ జెహరూన్‌బీకి రూ.1.50 లక్షలు, బోసనగర్‌కు చెందిన ఊటుకూరు లక్ష్మీదేవికి రూ.30 వేలు విలువ చేసే చెక్కులను శ్రీకాంత్‌రెడ్డి అందజేశారు.

శ్రీ వెంకటేశ్వరస్వామి దేవాలయము

వెంకటేశ్వరపురం, H/O. వంకికుంట(గ్రా), గాలివీడు(మం), అన్నమయ్య

e-Procurement Tender

NIT NO.COE/P1/247/2023-7 Dt: 17.08.2023

దేవాలయము పునర్నిర్మాణము కొరకు e-Procurement ద్వారా టెండర్లు కోరడమైనది. వివరములకు https://tender.apeprocurement.gov.in/ వెబ్ సైట్‌ను చూడగలరు.

ఇట్లు : ధర్మకర్త



బహిరంగ ప్రకటన

యిందుమూలమంగా యావన్మందికి తెలియజేయడం ఏమనగా అన్నమయ్య జిల్లా, గాలివీడు మండలం, నూలివీడు గ్రామం, శ్రీనివాసపురంలో కాపురమున్న లేట్ పోరెడ్డి ఓబుల్రెడ్డి కుమారుడు పోరెడ్డి క్రిష్ణారెడ్డి అయిన నా కక్షిదారుడు రాజశ్రీ లక్కిరెడ్డిపల్లె ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి కోర్టు నందుI.A.No.748/ 2023-in O. S.No. 105/2023 గా ప్రతివాదులైన (1) పోరెడ్డి ఈశ్వర్రెడ్డి (2) పోరెడ్డి రంగారెడ్డి (3) పోరెడ్డి లీలావతి అలియాస్ నీలావతి అను వారిపైన భాగపరిష్కారము కేసు వేసియున్నారు. ఈ కేసు రాజశ్రీ కోర్టులో పెండింగులో వుండగా పై కనపరచిన ప్రతివాదులు ఈ క్రింది షెడ్యూలు ఆస్తికి తప్పుడు దస్తావేజు సృష్టించి షెడ్యూలు ఆస్తికి మేమే సొంతదారులమని నమ్మబలికి విక్రయించుటకు ప్రయత్నిస్తున్నారని తెలిసినది అట్లు రాజశ్రీ కోర్టు వారి ఎదుట పెండింగులో వున్న కేసు భూములను పైన తెలిపిన ప్రతివాదుల నుంచి కొన్నవారిపైన మరియు అమ్మినవారిపైన మా కక్షిదారుడు సివిల్ మరియు క్రిమినల్ చర్యలు తీసుకొందురు అని యావన్మందికి తెలియజేస్తున్నాము.

ITEM-1 షెడ్యూలు

అన్నమయ్య జిల్లా, గాలివీడు మండలం, నూలివీడు గ్రామం లో యుండే సర్వే నెం. 1591/1 య.0-19 సెంట్లు, సర్వే నెం. 1591/3-ఎ య. 0- 10 సెంట్లు, సర్వే నెం. 1594/1 య. 1 - 45 సెంట్లు కు పూర్తి హద్దులు: ఉత్తరం : వంక, దక్షిణం : కొప్పుల బయారెడ్డి భూమి, తూర్పు: గాలివీడు - కోనంపేట రోడ్డు పడమర: బోడసాని పెద్దిరెడ్డి భూమి

ITEM-2 షెడ్యూలు

అన్నమయ్య జిల్లా, గాలివీడు మండలం, నులివీడు గ్రామం లో యుండే సర్వే నెం. 1787 య. 5-22 సర్వే నెం.1788 య.1-10 సెంట్లు, సర్వే నెం. 1785 య.0-23 సెంట్లు, సర్వే నెం. 1817 య.0-18 సెంట్లు, సర్వే నెం.1790 య.0-44 సెంట్లు, సర్వే నెం. 1784 య. 2-09 సెంట్లు పైకి పూర్తి హద్దులు: ఉత్తరం: యం.నారాయణ భూమి దక్షిణం: మోపుడువాండ్లపల్లి రోడ్డు తూర్పు: గాలివీడు కోనంపేట రోడ్డు పడమర: కుంట, గుట్ట, వంక

ఇట్లు: వై.మోహన్ రెడ్డి, M.A.LL.B., Advocarte, Rayachoty.